యూరప్ టూర్ లో పాల్గొన్న ప్రేమాభిమానులందరకూ నమస్కారం.

అప్పుడే మనం వీడిపోయి ఒకరోజు పూర్తయింది. చూసారా కాలమెంత చిత్రమైనది? మంచి మనసున్న మీ అందరితో యూరప్ టూర్ కు రావడం, వచ్చిన అందరూ మంచి వాళ్ళు కావడం మనందరి అదృష్టం. ఈ టూర్ ద్వారా అందరకూ ఎన్నెన్నో మధురమైన అనుభూతు మిగిలాయని అనుకుంటున్నాను. ఈ పదిహేను రోజులు పది క్షణాల్లా గడచిపోయాయని టూరు ముగిసిన తరువాత కాని తెలియలేదు. మీ అందరితో కలిసి మేము (నేను, మా ఆవిడ శారద, రవి మరియు వాళ్ళ అమ్మగారు లక్ష్మి గారు) ఈ యూరప్ టూర్ కు రావడం చాలా చాలా సంతోషమని పించింది.

ఈ పర్యటన/టూర్ లో నేను గమనించిన అంశాలు మరియు చూసిన ప్రదేశాల వివరాలు డైరీ రూపం లో (సమయ క్రమంలో) రాయడం జరిగింది. చాలా చోట్ల పూరించాల్సిన గ్యాప్స్ ఇంకా ఉన్నాయి. సందర్శించిన విశేషాలు మరియు ప్రాంతాల వివరాలు తెలియనివి కొత్తవి కాబట్టి తప్పులు చాలా దొర్లి ఉంటాయి. మీకు తెలిసిన మరియు మిస్సయిన సమాచారాన్ని పూరించడం ద్వారా ఈ టూర్ డైరీని మరింత మెరుగు పరచవచ్చని అనుకుంటున్నాను. దీంట్లో మొదటి మూడు రోజుల విశేషాలు రాయడం జరుగలేదు. మన గ్రూప్ లో చాలా విషయాలు తెలిసిన విజ్ఞులు చాలా మంది ఉన్నారు. కాబట్టి దీన్నిఇంప్రూవ్ చేస్తే మంచిదనుకుంటున్నాను. ఇదొక బేసిక్ స్కెలిటన్ లాగా ఉపయోగ పడుతుందని మీకు షేర్ చేస్తున్నాను తప్పులుంటే క్షమిచండి.

చాలా విషయాలను ఇంకా నమోదు చేయాల్సి ఉంది. మీ మీ దృషిలోని అంశాలు జోడిస్తే ఇంకా మంచి సమాచారాన్ని తయారు చేసే వీలుంటుంది. దీంట్లో విషయాలు నా వ్యక్తి గతం ఎవరినీ ఉద్దేషించి రాసినవు కావు. ఈ టూర్ లో మిగతా వారుకూడా ఎవరికి వారు వారి పంథా/విధానంలో డైరీ రాసుకునే ఉండి ఉంటారు. సందర్శించిన స్థలాల వివరాలు, పొందిన అనుభూతులు మన మనసుల్లోంచి చెరిగి పోక ముందే వేడి వేడిగా ఇప్పుడే అక్షర రూపం ఇస్తే ముందు ముందు చదువుకోవడానికి బాగుంటుందన్న ఉద్దేశ్యంతో దీన్ని షేర్ చేస్తున్నాను. తద్వారా మన టూర్ మీద ఒక మంచి సమాచారం తయారవుతుంది అని నా అభిప్రాయం.

ఈ యూరప్ టూర్ లో పాల్గొనే అవకాశాన్నిచ్చి టూర్ ను అత్యంత శద్దతో విజయ వంతంగా చేపట్టిన శ్రీ సాయిరాం గారికి ప్రత్యేక కృతజ్ఞతలు

మీ అందరి జీవితాలు బాగుండాలని, సర్వదా భగవంతుడు మీకు సుఖ సంతోషాలను కలుగ జేయాలని, రాబోయే కాలంలో మళ్ళీ మనం కలిసి పర్యటించే అవకాశం రావాలని, ఈ బంధం ఇలాగే కొనసాగాలని ఆశిస్తున్నాను.

ప్రేమతో మీ

29/05/2019 నాగభూషణం దాసరి,